నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 14, ఏప్రిల్ 2025 పేజీలు - 8

మంత్రి పదవి తనకి ఇవ్వడానికి అధిష్టానం అనుకూలంగా ఉన్నా

# అనేక మంత్రి పదవులు అనుభవించిన జానారెడ్డి అడ్డుపడడం సరికాదు



చండూరు, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ అధిష్టానం తనకు మంత్రి పదవి ఇస్తానని మాట ఇచ్చిందని, మంత్రి పదవి కోసం ఓపికతో ఉంటానని మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక మార్కెట్ యార్డ్‌లో మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. తన మంత్రి పదవి కోసం అధిష్టానం ఓకే ఉందని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జాన్ రెడ్డి అదిష్టానికి లెటర్ పెట్టారని, తనకు అడ్డుపడుతున్నాడని ఆయన మండిపడ్డారు. ఆయన సీనియర్‌గా ఉండి ఎన్నో పదవులు అనుభవించారని, ఆయన విశ్రాంతి తీసుకోవాలని హెచ్చరించారు. తనకు మంత్రి పదవి ఇవ్వని ఎడల ఏం చేయాలో తన తెలుసు అన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎంపీ చాముల కిరణ్ కుమార్ రెడ్డి కోసం అధిష్టానం ఆదేశిస్తే శాయశక్తుల కృషితో గెలిపించాలని గుర్తు చేశారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కొరకు నా ఊపిరి ఉన్నంత వరకు సేవ చేస్తానని అన్నారు. మునుగోడు ప్రజల్ని జీవితంలో మర్చిపోలేనని, 16 నెలలుగా మంత్రివర్గ విస్తరణ జరగలేదన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందే అన్నారు. నాకు అర్హత లేదా ? అని ప్రశ్నించారు. ఖమ్మంలో తొమ్మిది మంది గెలిస్తే ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చినపుడు నల్గొండలో 11 మంది గెలిపించిపుడు ఎందుకు ఇవ్వరు అని ఆవేదన వ్యక్తం చేశారు. అధిష్టానం దృష్టిలో నేను ఉన్న ఏప్పుడు కూడా పైరవీలు పెట్టలేదన్నారు. ఇన్ని రోజులు ఆగాను ఇక నేను కూడా పదవి అడగడం మొదలు మిగతా 2లో

# గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం 4వ ఆవిర్భావ మహాసభ

## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలో గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం 4వ ఆవిర్భావ మహాసభ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బీసీ పితమహులు దార్శనికులు బిందెశ్వరి ప్రసాద్ మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో గొర్రెల కాపరుల నాలుగో ఆవిర్భావ మహాసభను నిర్వహించుకోవడం చాలా సంతోషమన్నారు. మీ బిడ్డగా అసెంబ్లీలో మీ సమస్యలను మాట్లాడి పరిష్కరిస్తారని అన్నారు.

ఓబీసీల పితామహుడుగా పేరుగాంచిన

# బిపి మండల్ కమిషన్ సేవలు మరువలేనివి

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ



నల్గొండ, మేజర్‌న్యూస్ : ఓబిసి రిజర్వేషన్ల పితామహుడు బీహార్ మాజీ ముఖ్యమంత్రి మండల కమిషన్ చైర్మన్ బిపి మండల 43వ వర్ధంతి కార్యక్రమాన్ని దుడుకు లక్ష్మీనారాయణ బీసీ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా హాజరైన నల్లగొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్, టిడిపి నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్.వి.యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి మాట్లాడుతూ బీపీ మండల్ దేశంలోని రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్‌గా నియామకం కాబడి దేశవ్యాప్తంగా ఉన్న బీసీల జీవనస్థితిగతులను తెలుసుకొని వారి అభివృద్ధికై విద్య ఉపాధి రంగాలలో 27% రిజర్వేషన్ కల్పించడంతోపాటు మొత్తం 40 అంశాలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి అందజేసి ఓబీసీల పితామహుడుగా పేరుగాంచాడని బీసీలు ఎప్పటికి బీపీ మండల్‌ని మరువరని ఈ సందర్భంగా కొనియాడారు. బీపీ మండల్ ఇచ్చినటువంటి నివేదికను ప్రభుత్వాలు మిగతా 2లో

వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహిస్తున్న

# రజతోత్సవ సభ విజయవంతం చేయాలి

## మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి



నల్గొండ జిల్లా బ్యూరో

ఆదివారం లక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించిన కార్యకర్తల సన్నాహక సమావేశంలో జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ 25 ఏళ్ల పండుగకు వెల్లువలా జనాలు తరలివచ్చేందుకు సన్నద్ధం అవుతున్నారు. సభలు పెట్టడంలో గిన్నిస్ రికార్డ్ మన సొంతం అని పార్టీ పెట్టినప్పుడు చంద్రబాబు లాంటి అతను టిఆర్ఎస్ ఉండదు మధ్యలోనే బంద్ అయితది అని శాపనార్థాలు పెట్టిండు అన్నారు. మొదటి వార్షికోత్సవ సభ నల్గొండలో పెట్టి సూపర్ సక్సెస్ చేసినం అనిఎన్నో మైలు రాళ్లను అధిరోహించామన్నారు. రాక్షసులను తరిమి కొట్టామని కాంగ్రెస్ తెలంగాణ ఇస్తాం అని చెప్పి మోసం చేస్తే మన పిల్లలు ఆత్మబలిదానాలు చేసుకున్నారన్నారు. తెలంగాణ వాదం ఉంది అని నల్గొండ జిల్లాలో ఎన్నో సభలు పెట్టినం. ఉద్యమంలో నల్గొండ జిల్లా స్థానం పదిలం...మన జిల్లా ఉద్యమాల జిల్లా.. ఇక నల్గొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి కోతల మంత్రిగా మారిండని కోమటిరెడ్డి ఒత్తి చేతకాని మంత్రి వీళ్ళ చేతకాని తనం వల్లనే రైతుల పై మిల్లర్లు దళారులు దాడులకు దిగుతున్నారు. ఇవ్వాళ మిర్యాలగూడలో మద్దతు ధర ఇవ్వమని అడిగితే మిల్లర్లు దళారులు కలిసి రైతులపై దాడులకు దిగుతున్నారు.. నిన్న సూర్యపేటలో ఓ రైతు మద్దతు ధర రాక ధాన్యం రాశులకు నిప్పు పెట్టుకున్నాడు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ఎస్ఎల్‌బిసిని శాశ్వతంగా మూసి వేసే కుట్ర చేస్తున్నా రాని ఈ దద్దమ్మలు ఎస్ఎల్‌విసినిని పూర్తి చేసే దమ్ము లేదు వీళ్లకు అందులో ప్రమాదం జరిగితే సహాయక చర్యలు చేసి బాధితులను వెలికితీసే దమ్ము, తెలివి ఈ కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. రేవంత్‌లాంటోన్నీ ఎన్ని రోజులు భరించాలి అని ప్రజలు బాధపడుతున్నారు. కేసీఆర్ ఉన్నన్ని రోజులు రైతులు ధైర్యంగా వున్నారనీ.ప్రతి రైతు గుండెల్లో వున్నాడు కేసీఆర్ రైతుల ఆత్మబంధువు కేసీఆర్...రైతులకు బాధ కలగానే కేసీఆర్ ఉంటే బాగుండు అని తలుచుకుంటున్నారు... గీ తాగుబోతు కాంగ్రెస్ నాయకులకు మీము భయపడం.. గీ కేస్ లకు భయపడం..వాళ్ళు చేసే అన్నింటికీ వడ్డీతో సహా చెల్లిస్తాం మనీ కాంగ్రెస్ అంటేనే హౌలా గాళ్ళు పాగల్ గాళ్ళు అంటున్నారు.ప్రజలు మంత్రులు దందా లో మ్యూనిగితెలుతున్నారు. కోమటిరెడ్డి అనుచరుల దుర్మార్గులాతో నల్గొండ జిల్లా సర్వ నాశనం అవుతున్నదని. ప్రజల సహనం నశిస్తే కోమటిరెడ్డి ని నల్గొండ కు కూడా రానివ్వరు.విల్లు చేయని దందా లేదు... ప్రభుత్వ హాస్టల్స్ లలో కల్తీ నిత్యావసర వస్తువులు సరఫరా చేస్తూ పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. వరంగల్ సభ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ సభలో ఎమ్మెల్సీ మంకేన కోటిరెడ్డి, జేడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చకిలం అనిల్ కుమార్, జేఏసీ, జి.వెంకటేశ్వర్లు, మాలే శరణ్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, కంచనపల్లి రవీందర్రావు మైనం శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు ఎస్కే కరీం పాషా, నారబోయిన బిక్షం బొజ్జ వెంకన్న, మాజీ జడ్పీటీసీలు తండు సైదులు గౌడ్, తుమ్మల లింగస్వామి, పట్టణ మండల పార్టీల అధ్యక్షులు బోనగిరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతినికేతన్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో

# రత్నకుమార్‌కు సన్మానం



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః కవి, రచయిత నటుడు, దర్శకుడిగా సుపరిచితుడైన రాష్ట్రస్థాయి కవిత పోటీల్లో తృతీయ బహుమతి సాధించిన రిటైర్డ్ హెచ్‌ఎం నంది గామ రత్నకుమార్‌ను ఆదివారం మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామంలో క్రాంతి నికేతన్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు సుంకరి క్రాంతి కుమార్, న్యాయవాది ప్రదీప్తి, అరిబండి సావిత్రిల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. ప్రజలను చైతన్యపరిచేందుకు 300కు పైగా పాటలు రచించి తన కవితల తో, సామాజిక అంశాల నేపథ్యంలో చిన్న చిత్రాలు నిర్మిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రత్నకుమార్ సన్మానించినట్లు వారు తెలిపారు.

# ధాతృత్వం చాటుకున్న బాల్యమిత్రులు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః మండలంలోని పంతంగి గ్రామంలో 2007-2008 సంవత్సరానికి చెందిన పదవ తరగతి స్నేహితులు తమతో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితురాలు బర్రె మమత భర్త గత కొన్ని రోజుల క్రితం అనారోగ్య సమస్యలతో మృతి చెందడం జరిగింది. దీంతో స్నేహితులందరూ కలసి రూ.32 500 లను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి సంబంధిత రషీద్‌ను మమతకు అందచేసి ధాతృత్వాన్ని చాటుకున్నారు బాల్య స్నేహితులు. కార్యక్రమంలో స్నేహితులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీస్ పక్షాన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి ధన్యవాదాలు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవిని మాదిగ సామాజికవర్గానికి చెందిన వ్యక్తికి కేటాయించడటం పట్ల మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఎమ్మార్పీస్ పక్షాన ఆదివారం ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, బొడ్డు శ్రవణ్‌కుమార్, ఎర్ర గౌత ం,బొడ్డు గణేష్, ఎర్ర శంకర్, చీమకండ్ల శ్రీనివాస్, ఎర్ర అర్జున్ పాల్గొన్నారు.

# అనేక మంత్రి పదవులు అనుభవించిన జానారెడ్డి అడ్డుపడడం సరికాదు

(మొదటిపేజీ తరువాయి)



పెడతానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తనపై ఇటీవల అవాకలు చావాకులు చేస్తున్నారని, మరోసారి తాను ఎమ్మెల్యేగా తల కిందులుగా తప్పసు చేసిన మునుగోడులో ఎమ్మెల్యేగా కూసుకుంట్ల గెలవడు, తాను విశ్రాంతి తీసుకోవా లన్నారు. ఈ ప్రాంతంలో తిరగడం డీజిల్ బొక్క తప్ప, మరొకటి లేదని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలు ఈ పాలక వర్గంలో ఉండటం సంతోషంగా ఉందన్నారు. శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తనకు తోడుగా వుండి మాట నిలబెట్టుకున్నారు. రాబోయే రోజుల్లో కూడా కలిసి కట్టుగా వుండాలి అన్నారు. అనేక సంవత్సరాలనుండి ఫ్లోరైడ్‌తో బాధ పడ్తున్నాం. మన ప్రాజెక్ట్‌లు పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డీసీసీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం యాదవ్, నారాబోయిన రవి, మేకల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోరిమి ఓంకారం, కోడి శ్రీనివాసులు, అనంత చంద్రశేఖర్ గౌడ్, దోటి సుజాత వెంకటేష్ యాదవ్, నల్లగంటి మల్లేష్, గండూరి జనార్దన్, నామని జగన్నాథం, జక్కలి ఐలయ్య, కావలి ఆంజనేయులు, సుజావుద్దీన్, కోడిగిరి బాబు, మాజీ ఎంపీపీ బుజ్జి, సిపిఐ కార్యదర్శి నలపరాజు సతీష్ పాల్గొన్నారు.

**మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా ద్యూటీ నారాయణ ప్రమాణ స్వీకారం**

చండూరు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా దోటీ నారాయణ, వైస్ చైర్మన్గా పోలు వెంకటరెడ్డి, డైరెక్టర్లులు మునుగోడు ఏమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో మార్కెట్ యార్డులో ప్రమాణస్వీకారం చేశారు.

# బిపి మండల్ కమిషన్ సేవలు మరువలేనివి

(మొదటిపేజీ తరువాయి)

చాలా ఏళ్లు తొక్కిపెట్టి చివరికి వీపీ సింగ్ ప్రభుత్వం ఆగస్టు 7, 1990 పార్లమెంట్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. ఆ తర్వాత ఆధిపత్య వ్యతిరేకిస్తూ కోర్టుకెళ్లడం జస్టిస్ రంగరాజు మిత్ర రంగనాథ్ మిశ్రా ఆధ్వర్యంలోని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు చెల్లుబాటు అవుతాయని 1992 సంవత్సరంలో తీర్పు చెప్పడంతో దేశవ్యాప్తంగా ఓబీసీలకు 27% రిజర్వేషన్లు ఆనాటి నుంచి అమలవుతున్నట్టుగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ సొల్లేటి ప్రభాకర్ కె.పర్వతాలు సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి వేణు యాదవ్, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొబ్బలి గోపాలకృష్ణ యాదవ్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, జెర్రిపోతుల రమేష్ గౌడ్, రమణ ముదిరాజ్, వైద్యుల సత్యనారాయణ, అంబటి వెంకన్న, గుండు వెంకటేశ్వర్లు, మామిడి పద్మ, కూరెళ్ళ విజయ్ కుమార్, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసన్నకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గద్దె నాగరాజు, వల్ల కీర్తి శ్రీనివాస్, చల్ల కోటేష్ యాదవ్, కుంటిగొర్ల లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్వాపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామము క్రింద ఎన్నిక చేయాలి

## – సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

భువనగిరి, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బస్వాపురం శాఖ 8వ మహాసభ రాసాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బస్వాపురం రిజర్వాయర్ తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్దది గ్రామానికి ఆనుకొని రిజర్వాయర్ నిర్మాణం చేశారని గ్రామ ప్రజలు రైతులు సుమారు 5000 పైచిలుకు ఎకరాల భూమిని రిజర్వాయర్కు రైతులు ఇచ్చినారని భూములు ఇవ్వడం వలన రిజర్వాయర్ నిర్మాణం జరిగిందని, కానీ ఈ గ్రామ ప్రజలకు గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఎలాంటి సహకారం అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూములకు సరైన ధర ఇవ్వలేదని ఇప్పటికీ నష్టపరిహారం రాని రైతులు చాలా మంది ఉన్నారని, నష్టపరిహారం ఇవ్వాలని ఆందోళన నిర్వహిస్తున్నారని అన్నారు. ఇంత పెద్ద రిజర్వాయర్ నిర్మాణానికి సహకరించిన గ్రామానికి ప్రజలకు ఎలాంటి సహకారం ప్రభుత్వాల నుండి అందలేదు అని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి బస్వాపురం గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా ప్రకటించి భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇంటికో ఉద్యోగం, ప్రతి ఇంటికి ఒక ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పిఎల్ఆర్ కాంట్రాక్టర్ గ్రామ ప్రజలు రిజర్వాయర్ సమీపంలో వారి అవసరాలకు వెళితే పైవారలకు ఫిర్యాదులు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, కాంట్రాక్టు అగ్రిమెంటును పునర్ పరిశీలించి రిజర్వాయర్ను ప్రభుత్వం స్వాధీన పరచుకోవాలని డిమాండ్ చేశారు. మిగిలిన పనులు ప్రభుత్వమే పూర్తి పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. మహాసభ అనంతరం నూతన కార్యదర్శిగా ముదిగొండ ఠాగూర్, సహాయ కార్యదర్శిగా ముసునూరు చంద్రశేఖర్, కమిటీ సభ్యులుగా ముదిగొండ బసవయ్య, ఉడత రాఘవులు, పిట్టల లావణ్య,చిక్క బిక్షపతి రాసాల పెంటయ్యలను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏషాల అశోక్ మండల సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు, నాయకులు నోముల ఐలయ్య, మర్రి నర్సయ్య, మచ్చ, వెంకటయ్య, వర్రె ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కంఠ మహేశ్వర స్వామి ఆలయంలో

# అభిషేకం చేస్తున్న సంజయ్ దాస్ సాత్విక దంపతులు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణంలోని శ్రీ సురమాంబ సమేత కంఠమహేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా చిట్యాల మండల గౌడ సంఘం అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్-సాత్విక దంపతులు కూతురు క్లిన్ కారతో కలిసి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ కులస్తులకు ఆరాధ్య దైవమైన కంఠమహేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి గతంలోనే ఎంతో కృషి చేశానని, భవిష్యత్తులో కూడా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు. గౌడ బంధువులందరికీ ఆ కంఠమహేశ్వర ఆశీస్సులు ఉండాలని దేవుడిని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, సురేందర్, కూనూరు మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# టెలికం నెట్‌వర్క్ సమస్యలతో సతమతమవుతున్న సోలిపురం గ్రామస్తులు

## - టెక్నాలజీ పెరిగిన ఆ గ్రామానికి నెట్వర్క్ రాదు

## - అత్యవసర పరిస్థితుల్లో అక్కరకు రానీ చరవాణి

మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు రోజు రోజుకూ తీవ్రమవుతున్నాయి. ముఖ్యంగా విద్య, ఉద్యోగ అవకాశాలు, ఆరోగ్య సేవలు, ప్రభుత్వ పథకాల పై ఆధారపడే గ్రామస్తులు, నెట్‌వర్క్ అందుబాటులో లేకపోవడం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మునుగోడు మండలంలోని సోలిపురం గ్రామంలో ఇప్పటికీ సరిగ్గా మొబైల్ సిగ్నల్స్ సరిగా రాకపోవడం వలన గ్రామానికి చెందిన ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని అవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులకు హాజరుకాలేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రైతులకు అవసరం అయ్యే సమాచారం రైతుబంధు, పీఎం కిసాన్ వంటి ప్రభుత్వ పథకాల వంటి సమాచారం సకాలంలో పొందలేకపోతున్నామని గ్రామస్తులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. సోలిపురం గ్రామ ప్రజలు డిజిటల్ లావాదేవీలు చేయలేక, నగదుపై ఆధారపడుతున్నామని మండి పడుతున్నారు. గ్రామస్తులు పలుమార్లు టెలికాం సంస్థలకు, స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఎటువంటి పరిష్కారం లభించలేదని విమర్శిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ చేద్దామంటే చరావణిలు సిగ్నల్స్ సరిగ్గా లేక తీవ్రంగా నష్టపోతున్నాయని గ్రామానికి చెందిన యువకులు, మహిళలు కన్నీరుమున్నీరు అవుతున్నారు.



**నకిరీకంటి మురళీ కృష్ణ గ్రామస్తుడు :** మా గ్రామంలో ప్రజలు అన్ని రకాలు నెట్వర్క్ ఫోన్‌లు వాడుతున్నారు. కానీ ఇప్పటికీ ఫోన్ చేయాలన్న ఫోన్ రావాలన్న గోడల మీద మిద్ద మీద మా యొక్క స్మార్ట్ ఫోన్లను పెట్టవలసి వస్తుంది అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం ఈ సమస్యపై తక్షణమే స్పందించి, మా గ్రామానికి అవసరమైన మొబైల్ టవర్లు, ఫైబర్ ఆప్టిక్ కనెక్షన్లు వంటి సదుపాయాలను కల్పించాలని కోరుతున్నారు.

# స్వర్ణగిరిలో ఘనంగా సుప్రభాత సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళ భరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో బిగ్ టీవీ, మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉదయం 10 గంటలకు ఉచిత మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ఎంఎస్ గార్మెంట్స్ వల్ల అనేకమంది మహిళలకు ఉపాధి



## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో ఎంఎస్ గార్మెంట్స్‌ని ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఎంఎస్ గార్మెంట్స్ యజమానులు మంగ సత్యనారాయణ అండ్ సన్స్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎంఎస్ గార్మెంట్స్ వల్ల అనేకమంది మహిళలకు ఉపాధి లభిస్తుందని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఉపాధి వల్ల వారి కుటుంబాన్ని పోషించుకునేందుకు సదా అవకాశమని అన్నారు. ఉద్యోగాలతో పాటు వ్యాపార రంగాల వైపు వెళ్లాలని సూచించారు.

# రఘుమారెడ్డిని సన్మానించిన అంతటి నరసింహా గౌడ్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి చౌటుప్పల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఆదివారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి నరసింహ గౌడ్ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి వెంకట్ రెడ్డి, టేకుల అంజిరెడ్డి, ఏనుగు పద్మా రెడ్డి, కాటం సత్తయ్య, అంతటి రాజు, మల్లేష్, అంశాల శ్రవణ్ కుమార్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

### సింగారంలో అంగరంగ వైభవంగా కోట మైసమ్మ

# నూతన గుడి పునర్నిర్మాణం పండుగ వేడుకలు

## - భక్తి శ్రద్ధలతో కళ్యాణాన్ని తిలకించిన గ్రామస్తులు

## - కట్టుదిట్టమైన భద్రత మధ్యన

## ఊరి పొలిమేరలో ఎవరు రాకుండా బలి హరణ

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామంలో ఆదివారం అంగరంగ వైభవంగా కోట మైసమ్మ అమ్మవారి నూతన గుడి పునర్నిర్మాణం పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో కోట మైసమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి గ్రామస్తులు స్వచ్ఛందంగా హాజరై తమ భక్తిని చాటుకున్నారు. ఈ మహోత్సవంలో భక్తులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా కోట మైసమ్మ జీవిత చరిత్ర బైండ్ల పండితులు చాలా చక్కగా వివరించారు. అనంతరం నూతన విగ్రహ ప్రతిష్ఠాపన వంటి కార్యామాలు మరియు అమ్మవారికి దున్న పోతును బలి హరణ చేశారు. భక్తులు కోట మైసమ్మకు కర్పూరహారతులు సమర్పించి టెంకాలు కొట్టి ఊరి పొలిమేర చుట్టూ బలి చల్లారు. అనంతరం ఇళ్లు వాకిలి ఉడుచుకొని ఇంటికి వచ్చిన బంధువులతో గ్రామస్తులు అందరూ వన మాసం వెళ్ళారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, మాజీ సర్పంచులు ఉప్పునూతల రమేష్, జిల్లా వెంకటేశ్వర్లు, తాజా మాజీ ఉప సర్పంచ్ వట్టి వెంకట్ రెడ్డి, బైండ్ల పండితులు అవునూరి స్వామీ, మహేష్, సుదర్శన్, అవునూరి శంకర్ ప్రసాద్, గ్రామస్తులు కుంభం వెంకట్ రెడ్డి, సోమగోని రమేష్, కుంభం సుందర్ రెడ్డి, కట్టుముళ్ళ వెంకట్ రెడ్డి, కుంభం దయాకర్ రెడ్డి, దేప జాన్ రెడ్డి, కట్ట రాంరెడ్డి, పగిల్ల శ్రీనివాస్, కుంభం విజేందర్ రెడ్డి, కోడి అర్జున్, కుంభం సుఖేందర్ రెడ్డి, కట్టుముల్ల శేఖర్ రెడ్డి, గుర్రాల సురేష్, యాసరాణి శ్రీను, కోడి యాదయ్య, నేరటీ సైదులు యాదవ్, నేరటి నగేష్ యాదవ్, నేరటీ మల్లేష్, నేరటీ అంజయ్య, నేరటీ బుచ్చయ్య, బొజ్జ సురేందర్ రెడ్డి, బొజ్జ శంకర్ రెడ్డి కారింగు సైదులు తదితరులు పాల్గొన్నారు.





# బిపి మండల్ చేసిన కృషి మరువలేనిది



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః బీసీలను పట్టి పీడిస్తున్న పేదరికం వెనుకబాటు తనం నుండి వారిని బయటపడేసే ప్రయత్నంలో బీహార్ మాజీ సిఎం బి.పి మండల్ చేసిన కృషి మరువలేనిదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఆదివారం పట్టణంలో బీసీ రిజర్వేషన్ల పితామహుడు మండల్ 43 వ వర్ధంతి సందర్భంగా లింగంగౌడ్ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీపీ మండల్ కమిషన్ సిఫారసులన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బంటు వె ంకటేశ్వర్లు, జ్వాలా వెంకటేశ్వర్లు,ఉరిబండి శ్రీనివాస్, దోనేటి శేఖర్, నక్క నాగరాజు పాల్గొన్నారు.

**ర్యాలగూడటౌన్ ః** బీసీల ఆరాధ్య దైవం బీపీ మండల్ అని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. బీపీ మండల్ 43వ వర్ధంతి ఆదివారం పట్టణంలో అశోక్ మండల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ మాజీ సిఎం మండల్ బీసీల కోసం దేశమంతటా పర్యటించి బీసీల సామాజిక, ఆర్థిక పరిస్థితులను గుర్తించి మండల కమిషన్ ద్వారా 27 శాతం రిజర్వేషన్లు కల్పించిన మహానీయుడు మండల్ అని కొనియాడారు. కార్యక్రమంలో స్వర్ణాల వెంకన్న, అశోక్, ఉపేందర్,గంగాధర్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి మహాపాదయాత్ర



భువనగిరి, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ 25 వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే భారీ భహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్వి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఒగ్గు శివ కుమార్ పిలుపునిచ్చినారు. భువనగిరిలో పత్రిక సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్వి ఆధ్వర్యములో రేపు నిర్వహించే రాయగిరి నుంచి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద వరకు నిర్వహించే బిఆర్ఎస్వి మహా పాదయాత్రకు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని యాదాద్రి బిఆర్ఎస్వి, బిఆర్ఎస్ నాయకులకి ఒగ్గు శివకుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పల్లె సంతోష్ గౌడ్, భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు ఎండి మున్న, భువనగిరి మండల యువజన విభాగం అధ్యక్షులు నాగేంద్రబాబు, పులి శ్రీకాంత్, కటకం స్వామి, బీబీనగర్ బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్, బిఆర్ఎస్వి నాయకులు తుంగ వంశీ, తుంగ చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌స్పైరింగ్ ఉమెన్ అవార్డు అందుకున్న బుషపాక రుక్కమ్మ

భువనగిరి, మేజర్‌న్యూస్ : హైదరాబాద్‌లోని సహారా గ్రాండ్ హొటల్‌లో టిఎస్ఇ8 సంస్థ ఇన్‌స్పైరింగ్ ఉమెన్స్ అవార్డ్స్ 2025 అవార్డులను ఇరు తెలుగు రాష్ట్రాలలో




కొంతమంది ఇన్‌స్పైరింగ్ ఉమెన్స్‌ని గుర్తించి వారిని ఎంపిక చేసారు. అందులో భాగంగా తెలంగాణ యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి ప్రాంతానికి చెందిన బుషపాక రుక్యమ్మ, సేవా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సామాజిక సేవలు గుర్తించి ఇన్‌స్పైరింగ్ ఉమెన్స్ అవార్డ్స్‌కి టిఎస్ఇ8 చైర్మన్ శ్రీనివాస్, డాక్టర్ మమత, విజయలక్ష్మి స్టేట్ ప్రెసిడెంట్ వారి చేతులు మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సమాజం పట్లా సేవా భావం తో మెలగాలని కొనియాడారు, అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థ ప్రతినిధులు, బుషపాక శివకుమార్, మల్లేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు. ప్రతిఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రాజకీయల పై యాదవులకు అవగాహన తరగతులు

**- చలకాని వెంకట్ యాదవ్**



భువనగిరి, మేజర్‌న్యూస్ : స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల భవనం భువనగిరి పట్టణంలో యాదవ్ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపెల్లి ఆనంద్ యాదవ్ అధ్యక్ష తన యాదవులకు రాజకీయ అవగాహన తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్, మాజీ ఆర్.టి.ఐ కమిషనర్ వారె వెంకటేశ్వర్లు యాదవ్ పాల్గొని శ్రీకృష్ణుని పూజా కార్యక్ర మం ముగించుకొని తరువాత శిక్షణా తరగతులను ప్రారంభించారు. యాదవులు రాజకీయ అవగాహన పెంపొందించుకోవాలని ఆర్థిక అసమానతలు వైదొలగు తాయని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, తుక్కాపురం ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, నరసింహ యాదవ్ అడ్వకేట్, తోటకూర యాదయ్య యాదవ్ స్కూల్ కరస్పాండెంట్ మరియు జిల్లా కార్య దర్శులు, మండల అధ్యక్షులు కార్యదర్శులు, యువకులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రతి ఒక్కరికి కొత్తపెల్లి ఆనంద్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### పాఠశాల వార్షికోత్సవానికి రావాలని

# ఎమ్మెల్యేను కలిసిన ప్రధానోపాధ్యాయులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ నెల 19న జరుగునున్న పాఠశాల వార్షికోత్సవానికి తప్పకుండా రావాలని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్ ఆదివారం మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించారు. సానుకూలంగా స్పందించన ఎమ్మెల్యే తప్పకుండా వస్తానని తెలిపినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా వార్షికోత్సవానికి కావలసిన వసతుల ఏర్పా టుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఇప్పటికే కొద్ది మంది దాతలు స్వచ్ఛందంగా కొన్ని రకాల వసతులను ఏర్పాటు చేశారని తెలిపారు. బారి యెత్తున నిర్వహించే వార్షికోత్సవానికి పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. సహాయం చేసే పూర్వ విద్యార్థులు మరియు దాతలు 9490690133 నంబర్‌కి సంప్రదించగలరని పేర్కొన్నారు. ఎమ్మెల్యేని కలిసిన పాఠశాల చైర్మన్ శాహోద అన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ 2006-07 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆదివారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ నాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకేచోట చేరి, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమ అనుభవాలను పంచుకునేందుకు ఒక ఆత్మీయ సమావేశం ఏర్పాటు శుభ పరిమాణం సంతోషం వ్యక్తం చేశారు. అనం తరం తమకు చదువు నేర్పిన గురువులతో ఆప్యాయంగా మాట్లాడి వారి బాగోగులు తెలుసుకొని వారిని శాలువాతో ఘనంగా సన్మానించి మేమేంటోలను అందజేశారు. ఒకరికొకరు ఆప్యాయతతో మాట్లాడుకుంటూ అటలు పాటలు పాడుతూ అనం దంగా గడిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈర్ల లింగస్వామి యాదవ్, చింటూ, రమేశ్, గుర్రం శ్రీనివాసులు, చనగోని స్వామి, వంగూరు మహేందర్, పందుల శ్రీకాంత్, దాసరి రామ లక్ష్మణ్, మనుగోటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన కాంగ్రెస్ నాయకుడు రాపోలు ప్రకాష్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు పట్టణంలోని బీసీ కాలనీలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయాన్ని శనివారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాపోలు ప్రకాష్ దేవాలయంలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రెటరీ జనగాం ఉపేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ.ఎజాజ్, మండల అధ్యక్షుడు కోంద్రాజు వెంకటేశ్వరరాజు, ఆరె ప్రశాంత్, బిజని భాస్కర్, నీలం వెంకటస్వామి, కట్టె గోముల సాగర్ రెడ్డి, కూళ్ల నరసింహులు, పర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆవిష్క రించారు. విపత్తులు ఏర్పడిన సంధర్భంలో ఏ పద్ధతిలో వాటిని ఎదురుకోవలో, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వాటిని ఎలా నివారించాలో వాటిపై అవగాహన కార్యక్రమాలను ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించానున్నారు. ఈ మేరకు ఆ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిలీస్ చేశారు.



# వెంచర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు పట్టణంలో ఆదివారం విజయ వారాహి ఇన్ఫ్రా డెవలపర్స్ వారి నూతన వెంచర్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంజయ్య స్వామి మాట్లాడుతూ ఆలేరు పట్టణానికి అతి చేరువలో సరికొత్త హంగులతో ఈ వెంచర్ ప్రారంభోత్సవం చేశారని తెలిపారు. నమ్మకమైన సేవలు విలువైన ప్లాట్లను ఈ సంస్థ కస్టమర్లకు అందిస్తుందని అన్నారు. ఈ సంస్థకు ఎల్లప్పుడూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఉంటాయని అంజయ్య స్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దోర్నాల సాంబిరెడ్డి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, సుధీర్ మూర్తి, గోపాల్, రామాంజనేయులు, ప్రేమ్ కుమార్, మార్కెటింగ్ సిబ్బంది, కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో విశేష పూజలు

## వరుస సెలవుల నేపథ్యంలో

## యాదాద్రిలో భక్తుల రద్దీ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో వరుస సెలవులు రావటంతో ఆదివారం యాదగిరిగుట్ట ఆలయ సన్నిధిలో భక్తులరద్దీ పెరిగింది. వేకువ జామున ఉదయాన్నే స్వామివారి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయానికి భక్తుల రద్దీ పెరగడంతో స్వామి వారి ధర్మ దర్శనంకు 3గంటల సమయం ప్రత్యేక ప్రవేశ దర్శనంకి ఒక గంటన్నర సమయంపడుతోంది. క్షేత్ర పరిసరాలు భక్తుల సందడి కనిపిస్తుంది. దర్శన క్యూలైన్లు,ఆలయ మాఢ వీధుల్లు, కళ్యాణకట్ట, పుష్కరిణి, కొండపైబస్టాండ్, వ్రత మండపం ఘాట్ రోడ్డు వెంట భక్తులతో కిటకిటలాడుతున్నవి ఆలయంలో స్వామివారి నిత్య కళ్యాణం పర్వంలో సువర్ణ పుష్పార్చన, వేద ఆశీర్వచనం భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఈదులగూడ వద్ద శాంతినగర్ శ్రీ రామాంజనేయ ఆలయం వద్ద ఆదివారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హనుమాన్ విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేసి హనుమాన్ ఉత్సవ యాత్రను ప్రారంభించారు.

# ఆదిత్య కేర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణంలోని ఆదిత్య కేర్ హాస్పిటల్లో డాక్టర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మెదడు వెన్నుముక నరాలకు సంబంధించిన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య కేర్, నల్గొండ నిమ్స్ హాస్పిటల్, వైద్య బృందం రోగులను ఉచితంగా పరీక్షలు చేశారు. సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు నులక రవీందర్ రెడ్డి, పాల్వాయి వెంకటరెడ్డి, పాశం రాజేష్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, యువ చందన్, రంగారావు, దిలీప్ కుమార్, విజయేందర్, సిబ్బంది చెన్ను వీరారెడ్డి, రిక్కల ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామంలో

# ఘనంగా మట్టల ఆదివారం



హాలియా, మేజర్‌న్యూస్ : కొత్తపల్లి గ్రామంలో ఫాదర్ మార్నేని బాలరాజు మట్టల ఆదివారం ఘనంగా జరుపుకోవడం జరిగినది, మట్టల ఆదివారం అంటే ఫామ్ ఆదివారం అని అర్థం, ఏసుక్రీస్తు బెరుసలెం నగరంలోకి గాడిదపై ప్రవేశం గుర్తుకు వస్తుంది, బెరూస లేమ్‌లోకి ప్రవేశించినప్పుడు ప్రజలు ఆయన మార్గంలో మట్టల కొమ్మలను బట్టలను పరిచి జై హొసన్న జై జై హొసన్న అని గట్టిగా అరవటం జరిగినది. కొత్తపల్లి చర్చిలో యేసయ్యకు భక్తితో విశ్వాసులు ప్రార్థన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గుడి పెద్దలు గార్లపాటి ప్రసాద్, ఉపదేశి పుర అమలేష్, పుర ప్రతాప్, పూర్వ వెంకటయ్య, జోసెఫ్, లాజర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మునగాల మండలంలో ఈదురు గాలులతో భారీ వర్షం

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల వ్యాప్తంగా ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. ఈ వర్షానికి రేకుల ఇండ్లు పైకప్పు లేచిపోగా మరొకచోట డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో వర్షపు నీరు ఇండ్లలోకి చేరి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఈదుడు గాలులకు వడ్ల కుప్పలపై ఉంచిన పట్టాలు లేచిపోగా వడ్లు పూర్తిగా తడిచాయి. వడ్లు తడవకుండా రైతులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వానలోనే నిలబడి తమ వడ్లపై పట్టాలు వేసేందుకు నానా అవస్థలు పడ్డారు. ఈ అకాల వర్షానికి రైతులకు భారీ నష్టమే వాటిల్లేల ఉంది.



# దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా సన్నబియ్యం పథ కం




నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా సన్నబియ్యం పథకం ప్రారంభించడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్‌రెడ్డిలు అన్నారు. జై భీమ్ జై బాబు జై సంవిధాన్ రాహుల్‌గాంధీ ప్రారంభించిన కార్యక్రమాన్ని సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండలంలోని సోమారం గ్రామంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు కడుపునిండా అన్నం పెట్టేందుకు సన్నబియ్యం పథకం చాలా విజయవంతంగా అమలవుతుందన్నారు. సన్న బియ్యం లబ్ధిదారులతో వారు భోజనం చేశారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రమణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రహీముద్దీన్, అజయ్, పిఏసిఎస్ డైరక్టర్ పెద్దపంగ ముత్తమ్మ, మార్కెట్ డైరక్టర్ దండా సంజీవరెడ్డి, మామిడి శ్రీను, అజయ్, ప్రవీణ్, రవి, సత్తార్, భుజంగరావు,కర్ణాకర్,గోపి, జానయ్య, అజీజ్, రంగప్ప, సొందు మియా, అబ్బాస్, కళ్యాణ్, విజయ్,దొరపల్లి సోమయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

# పదవి అలంకరణతో కాకుండా బాధ్యతతో చేయాలి

## – మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః పదవి అలంకరణతో కాకుండా బాధ్యత తో చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులను కోరారు. ఆదివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశం, భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలు హాజరైయ్యారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్‌గా ఆకుల ఇంద్రసేనారెడ్డి, సభ్యులను జిల్లా ప్రత్యేక అధికారి వేముల నరేందర్‌రెడ్డి ప్రమాణం చేయించారు. నూతన పాలకవర్గాన్ని సన్మానించి అభినందించి జ్ఞాపికను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డు విస్తీరణం పెంచాలని, అభివృద్ధికి అనినిత్యం తోడుంటానని తెలిపారు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం, పేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు ధృడమైన సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదల కోసం అహోర్నిశలు ఆలోచన చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రజాపాలనలో విద్యా వైద్యం ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ప్రతిపక్షాలు మంచిని చూసి, అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక పోతున్నారని వాపోయారు. మంత్రి పదవి బాధ్యత కానీ కిరీటం కాదని తెలిపారు. మంత్రి పదవికి అర్హత, నిజాయితి ముడిపడి ఉందన్నారు. భారత క్రికెట్ విషయంలో జట్టులో ఇద్దరు అన్నదమ్ములు ఉన్నారని గుర్తు చేశారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ కోసం కొట్లాడి తెలంగాణ సాధించారని, రాజగోపాల్‌రెడ్డి అభివృద్ధి కోసం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారని, దానితోనే ప్రపంచంలోనే మునుగోడు పేరును నిలిపారన్నారు. రాజగోపాల్‌రెడ్డికి వన్నె తెచ్చే విధంగా ప్రతి పని ఉంటుందన్నారు. 119 నియోజకవర్గాల్లో మునుగోడు నియోజకవర్గాన్ని ముందు స్థానంలో ఉంచుతానని అన్నారు. ఫ్లెక్సీలలో కాదు ప్రజల గుండెల్లో ఎప్పటికి చిరకాలం ఉండాలన్నారు. మంత్రి పదవి విషయంలో కొంత మంది ధృతరాష్ట్రుని పాత్ర వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కుంభం శ్రీనివాస్‌రెడ్డి, చిలుకూరు ప్రభాకర్‌రెడ్డి, తాడూరు వెంకటరెడ్డి, వెన్‌రెడ్డి రాజు, పబ్బు రాజు, సూర్య నరసింహా,బోయ దేవేందర్, మోగదాల రమేష్, కొయ్యడ సైదులు, కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి,అంతటి బాలరాజు, కంచరకుంట్ల రాంరెడ్డి, ఊదరి నరసింహా ,పెద్దగోని రమేష్ పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని మేటిచందాపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ ప్రతిమను ఆవిష్కరించి మాట్లాడారు. భారతదేశానికి అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించి దేశానికే దిశ దశ నిర్దేశం చేసిన మహనీయుడని రాజగోపాల్ రెడ్డి కొనియాడారు. అంబేద్కర్ అందరి వాడని అలాంటి మహనీయుడిని ఏ ఒక వర్గానికి పరిమితం చేయొద్దని అన్నారు. ప్రపంచ దేశాల్లో అంబేద్కర్ విగ్రహ ప్రతిమ మనకు దర్శనం ఇస్తుందని తెలిపారు. అంబేద్కర్ కలలు కన్నట్టుగా ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంబేద్కర్ జాతీయ నాయకుడని మనువాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అనే నినాదాలతో మేటిచందాపురం మార్మోగింది. కులం అనే కంచెను తెంచుకొని ప్రతి ఒక్కరూ సమాజ భివృద్ధికి పాటుపడాలన్నారు. అనంతరం అంబేద్కర్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మాజీ సర్పంచ్ జంగిలి లక్ష్మీ ప్రసన్న రవి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు, స్థానిక ఎస్సై మునగాల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, సీనియర్ నాయకులు వెంకటంపేట బాలయ్య, అంబేద్కర్ విగ్రహ ప్రదాత కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఏర్పుల యాదయ్య, మాజీ సర్పంచులు ఐతపాక జంగయ్య, ఎలిమినేటి సత్తిరెడ్డి, శివన్నగూడ ఆలయ కమిటీ చైర్మన్ రాపోలు యాదగిరి, తుమ్మల వరప్రసాద్, మెండు దీపికా ప్రవీణ్ రెడ్డి, కుంభం సురేందర్ రెడ్డి, మాధగోని మహేష్, శీను, జమ్మల వెంకటేష్ గౌడ, నవీన్, మేడిచందాపురం అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం శక్తితో ఎదగాలి

## మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్




గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : యువత స్వయం శక్తితో ఎదిగి వ్యాపార రంగంలో రాణించాలని గుర్రంపోడు మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం గుర్రంపోడు మం డల కేంద్రానికి చెందిన పోలేపల్లి రవి నూతనంగా మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డు నందు ఏర్పాటుచేసిన శ్రీ వర్ష మొబైల్స్ షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని కల్పించుకొని వ్యాపార రంగంలో రాణించి సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలవాలని జీవితంలో స్థిరపడాలని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు యాదయ్య ముదిరాజ్, పోలేని యాదయ్య, ఐటికాల శేషయ్య, అశోక్, పాత్రికేయులు రావుల వెంకటనారాయణ గౌడ్, ఎడవల్లి రమేష్, శివారెడ్డి, ఐతరాజు నాగరాజు, పోలేపల్లి శేఖర్, పాలడుగు శ్రీధర్, ముష్టిపల్లి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.





## శ్రీశ్రీశ్రీ ఈదమ్మ దేవి, మడేలయ్య సీతాలు దేవి

# దేవాలయ నిర్మాణ కమిటీ ఎన్నిక



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పట్టణ శ్రీశ్రీశ్రీ ఈదమ్మ దేవి, మడేలయ్య సీతాలు దేవి దేవాలయాల నిర్మాణ కమిటీని ఆదివారం రజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు చేరాల నరసింహ, గౌరవ అధ్యక్షుడు ఇబ్రహీంపట్నం అంజయ్యల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా చేరాల ప్రకాష్, ఇబ్రహీంపట్నం రమేష్, అధ్యక్షుడిగా చేరాల లింగయ్య, ఉపాధ్యక్షుడిగా చేరాల భీమరాజు, రామచర్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా సైదుగాని లింగస్వామి, సహాయ కార్యదర్శిగా చేరాల కిరణ్ కుమార్, చేరాల మహేందర్, కోశాధికారిగా గోరుగంటి నరసింహ, సభ్యులుగా రామచర్ల పెద్ద పొందు, సైదుగాని శ్రీకాంత్, చేరాల ప్రేమ్ కుమార్, గోరుగంటి సంజీవ, బండిరాల అశోక్, గోరుగంటి శివ, చేరాల నిఖిల్, చేరాల శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చేరాల లింగస్వామి, సైదుగాని సత్యనారాయణ, గోరుగంటి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ నుండి సిపిఎంలో చేరిన యువకులు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో యువకులు కాంగ్రెస్ నుండి సిపిఎంలో చేరారు. ఆదివారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మాజీ మండల కార్యదర్శి ఆరూరి శ్రీనులు మేడి మనోజ్‌కు సిపిఎం కండువా కంపి సాధారంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ మాట్లాడుతూ సిపి ఎం పార్టీ పేద ప్రజల పక్షాన నిలబడుతూ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. వెలిమినేడు గ్రామంలో సిపిఎం పార్టీకి చరిత్ర ఉందన్నారు. ప్రజా సమస్యల మీద అనేక పోరాటాలు నిర్వహించి స్థానిక ప్రజాప్రతినిధులుగా ప్రజల శ్రేయస్సు కోరి గ్రామ అభివృద్ధికి బాటలు వేశారు. సిపిఎం సిద్ధాంతాలు నచ్చి నిజాయితీగా ఉండే వారిని సిపిఎం పార్టీలోకి ఆహ్వాని స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ మం డల కార్యదర్శి అరూరి శ్రీను, గ్రామ కార్యదర్శి పంది నరేష్, 1వ శాఖ కార్యదర్శి అరూరి దుర్గయ్య, 3వ శాఖ కార్యదర్శి సురకంటి మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఆడెపు రమేష్, దేశబోయిన నర్సింహా మామిడి రాములు, అరూరి శంబయ్య, దేశబోయిన లింగస్వామి, చిర్రగోని లింగయ్య, ఎరుకొండ బసవయ్య, గోలి సాయి కిరణ్, సైదులు, గద్దం నర్సిరెడ్డి, మేడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

